# రోడ్డు పక్కనే ప్రసవం

**- గర్భిణి దుస్థితి చూసి దవాఖానలో చేర్పించిన స్థానికులు**

**- దొంగతనం అంటగట్టడంతో భయపడి ఓ షెడ్డులో తలదాచుకున్న గర్భిణి**


**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలో ఓ మహిళ రోడ్డు పక్కనే ప్రసవించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎముకలు కొరికే చలిలో అర్థరాత్రి నానా అవస్థలు పడింది. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చెందిన గర్భిణి యాదమ్మ ఈనెల2న జడ్చర్ల కమ్యూనిటీ దవా ఖానలో చెకప్‌కోసం వెళ్లింది. ఇదిలా ఉండగా సదరు గర్భిణి తమడబ్బులను దొంగిలించిందని ఆరోపిస్తూ దవాఖఖాన సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో భయపడ్డ సదరు గర్భిణి ఊరికి వెళ్లకుండా గాంధీ చౌరస్తా వద్ద ఓ షెడ్డులో తల దాచుకున్నది. ఈక్రమంలో పురిటి నొప్పులు వస్తున్నా దవాఖానకు వెళ్తే పోలీసులకు చెబుతారని భయపడి వెళ్లలేదు.



దవాఖానలో ప్రసవించిన బిడ్డతో మహిళ

ఆదివారం అర్థరాత్రి పురిటి నొప్పులు రావడంతో షెడ్డులోనే చలికి ప్రసవించింది. చుట్టూ పక్కల వారు గమనించి ఆమె దుస్థితి చూసి సోమవారం ఉదయం స్థానిక దవాఖానలో చేర్పించారు. ఆమెకు చికిత్స అందించినట్లు వైద్యులు తెలిపారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## 2వ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న భారత రాష్ట్రపతి



పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** శ్రీశైల పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీశైల మల్లిఖార్జున 2వ జ్యోతిర్లింగంగా కొలువుదీరారు. సోమవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. భారత రాష్ట్రపతి శ్రీశైల పుణ్యక్షేత్ర పర్యటన సందర్భంగా శివాజీ స్ఫూర్తి కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ఎపీ మాజీ మంత్రి టీజీ వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సభ్యులు బుల్స శ్రీరాములు, వెల్లూరు లక్ష్మీనారాయణ, పీఆర్‌ఓ మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, పోల విష్ణు, హిమాద్రిలు పరిశీలించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలి

**● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ కేసులు నమోదవుతున్న దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కోవిడ్ ప్రోటోకాల్, కోవిడ్ బూస్టర్ డోస్, కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ, తదితర అంశాలపై వైద్యారోగ్యశాఖ జిల్లా అధికారులతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తదితరులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని దేశాలతో పాటు, మన దేశంలోనూ కోవిడ్ కేసులు నమోదవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరోసారి కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని ఆదేశించినందున జిల్లాలోని అందరు వైద్యాధికారులు, ఇతర శాఖలు, సంక్షేమ శాఖలు కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటించాలని చెప్పారు. మరోసారి ప్రజలకు బూస్టర్ డోస్ ఇచ్చేందుకుకార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖలు కూడా కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. త్వరలోనే కోవిడ్‌పై తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా సోమవారం కోవిడ్ ప్రోటోకాల్‌పై రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేస్తూ ఆయా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాలు, ఐసియు బెడ్లు, ఆక్సిజన్ బెడ్లు, మందులు, వ్యాక్సినేషన్ తదితర అంశాలపై సమాచారాన్ని కోరడం జరిగిందని, వైద్యారోగ్య శాఖ తక్షణమే వీటిపై వివరాలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో మాదిరిగానే అన్ని శాఖలు కోవిడ్‌ను నివారించడంలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కోవిడ్, కంటి వెలుగు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిహెచ్‌సి, జనరల్ ఆసుపత్రిలోని డాక్టర్లు, వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. జనవరి 18 నుండి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ సంసిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా ఈ విషయంలో గతంలోనే పనిచేసిన అనుభవం అందరికి ఉన్నందున, ఈ విడత ఎలాంటి తప్పులు లేని ఏటా ఎంట్రీ తయారు చేయాలని, ఎఎన్ఎం, ఆశా, ఇతరులకు ముందుగానే శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కంటి వెలుగు, కోవిడ్‌పై గతంలో కన్న ఇంకా బాగా పని చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఇంచార్జి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. శశికాంత్, డిఐఓ శంకర్ తదితరులు మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ప్రోగ్రాం అధికారులు తదితరులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## దేశ సమైక్యతనే దేశ అభివృద్ధికి, రక్షణకు బలం.. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడింది

**భారత్ జోడో యాత్రను దేశ ప్రజలు భారీ ఎత్తున స్వాగతిస్తున్నారు**

**రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనవరి 26నుండి సలకజనుల సంఘర్షణ యాత్ర ప్రారంభం**

**హత్ సే హత్ జోడో అభియాన్ సన్నాహా సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి**

**పెబ్బేరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** దేశ సమైక్యతతోనే అభివృద్ధికి రక్షణ బలమే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో సహార ఫంక్షన్‌హాల్ లో హత్ సే హత్ జోడో అభియాన్ సన్నాహ సమావేశంలో చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశ చరిత్రలో చాలా గొప్పగా నిలుస్తుందని, దేశ ఐక్యత కోసం పాదయాత్ర చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం చిల్లర విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రం జరుగుతున్న అవినీతి పాలన, బారాస ఎమ్మెల్యేల అక్రమాలను ప్రజలకు తెలియజేయడం కోసం జనవరి 26వ తేదీ సకల జనుల సంఘర్షణ యాత్ర పేరిట టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని ఆ యాత్రకు ప్రజల అండదండగా ఉండాలని పెబ్బేరు పట్టణ, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీసీసీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.విజయ వర్ధన్‌రెడ్డి, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోట్ల రవి, యాదయ్య, రాధాకృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మం, వెంకటసాగర్, సురేందర్ గౌడ్, చీర్ల జనార్ధన్ సాగర్, భాస్కర్, దఇవాకర్ యాదవ్, గంధం రంజిత్ కుమార్, రణధీర్ రెడ్డి, మణ్యం దేవన్న యాదవ్, చంద్రశేఖర్, అసెంబ్లీ సూగూరు శివ, యూత్ కాంగ్రెస్ లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, రోహిత్, చీర్లచందర్, రాములు యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, గౌని యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, హరిబాబు, నరసింహనాయుడు, వెంకటరత్నం నాయడు, ఆశన్న నాయుడు, వీరస్మాఇ, ఆనంద్ సాగర్, మాదవరెడ్డి నరేందర్, జిల్లా మైనార్టీ నాయకులు ఎండి షెకీల్, గంధం సునీల్, శ్రీనివాస్ యాదవ్, చంటి మధుసూధన్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, విజయవర్ధన్ గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

# తెలంగాణ సర్కార్‌కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**-పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం..**

**-విద్యా, వైద్యం, సాగు, తాగునీటి రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత**

**-దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి**

**-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**-పెద్దమందడి మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**పెద్దమందడి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన కొనసాగుతుందని పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అన్నీ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దమందడి మండలంలోని జగత్పల్లి, మనిగిళ్ల, పెద్దమందడి, మద్దిగట్ల, గట్లకానాపురం, అమ్మపల్లి, మంగంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, సాగు, తాగునీటి రంగాలకు , రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ జీవన విధానం మార్చుతూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి రాకతో గ్రామాల్లో ఉపాధి అవకశాలు పెరిగి వలసల జిల్లాకే ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం కూలీలు వలస వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి ఒక్క తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రైతు బంధు, రైతుభీమా, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, కళ్యాణలక్ష్మి, 24గంటల ఉచిత విద్యుత్, అమ్మ ఒడి, గురుకుల పాఠశాలల ఏర్పాటు అందులోని విద్యార్థులకు సన్న బియ్యంతో కూడిన పౌష్టికాహారం, ఆసరా పెన్షన్ వంటి పథకాలు అమలు కావడంలేదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. జగత్పల్లిలో సీసీ రోడ్డుకు భూమి పూజ, వాల్మీకి కమిటీహాల్ ప్రారంభోత్సవం, మనిగిళ్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన, పెద్దమందడి మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ



మద్దిగట్లలో సబ్ సెంటర్ భవన నిర్మానానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

భవనం, ఆయుర్వేదిక్ ఆసుపత్రి భవనాల ప్రారంభోత్సవం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, గట్టకానాపురంలో ఎస్సీ కమిటీహాల్ ప్రారంభోత్సవం, ప్రాథమిక పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవం, వాల్మీకి కమిటీహాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మద్దిగట్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన, అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, అమ్మపల్లి చెరువుకొమ్ము తాండా, కావలి గుడిసెలు రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంగంపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి, అల్వాల వయా మంగంపల్లి, సోలీపూర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన తెలంగాణ క్రీడాప్రాంగణం ప్రారంభోత్సవం, క్రిమటోరియం షెడ్డుకు మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేఘారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సంఘం అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, తూడి ఇన్‌ఫ్రా ఎండి శ్రీనివాస్ రెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపల సత్యారెడ్డి, రాంచంద్రయ్య గౌడ్, సర్పంచులు అనంతమ్మ మద్దిలేటి, మేరెడ్డి సరిత, కె.వెంకటస్వామి, రమేష్ యాదవ్, కోట్ల వెంకటేష్, తూడి శారద మేఘారెడ్డి, సుజాత బస్వరాజ్, మాజీ ఎంపీపీ మణ్యపు రెడ్డి, అల్వాల, వెల్టూరు సర్పంచులు సువర్ణమ్మ, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, తదితరులు ఉన్నారు.



పెద్దమందడి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



జగత్పల్లిలో వాల్మీకి భవనాన్ని ప్రారంభించి సంఘం నాయకులను సన్మానిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మద్దిగట్లలో ఆసరా పెన్షన్ వృద్ధులతో ఆప్యాతగా మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## మహబూబ్‌నగర్‌లో త్వరలోనే అన్ని హంగులతో నూతన కోర్టు భవనం నిర్మాణ పనులు ప్రారంభం

**-10ఎకరాల విశాలమైన స్థలంలో 16 కోర్టులతో భవన నిర్మాణం**

**-రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న బండమీదిపల్లిలో సుమారు 10 ఎకరాల స్థలంలో త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన బండమీదిపల్లిలో అధికారులు, అడ్వకేట్‌లతో కలిసి నూతన కోర్టు భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గడిచిన 10,20 ఏళ్లనుండి అడ్వకేట్లు, జడ్జిలు సరైన వసతులు లేక పాతకోర్టు భవనంలో సుమారు 16 కోర్టులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని తన



కోర్టు భవన నిర్మాణం గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి



నూతన కోర్టు భవన నిర్మాణం చేపట్టనున్న స్థలం

దృష్టికి తీసుకువచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును అడగగానే 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారని తెలిపారు. పశు సంవర్థక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించనున్న ఈకోర్టు భవనం అన్ని హంగులతో నిర్మిస్తామని, 3 రహదారులు ఈ కోర్టు భవనానికి అనుసంధానంగా ఉంటాయని, ముఖ్యంగా బైపాస్ రహదారితో పాటు, మహబూబ్‌నగర్ టౌన్‌కు వెళ్లే మరో రహదారి, అలాగే మహబూబ్‌నగర్, రాయచూర్ వెళ్లే ఇంకో రహదారితో అన్ని సౌకర్యాలతో ఇటు అడ్వకేట్‌లకు, అటు జడ్జిలు, ఖచ్చిదారులకు, ట్రేడర్స్‌కు, బార్ అసోసియేషన్‌కు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన తెలిపారు. అందరికి ఉపయోగపడే విధంగా సకల సౌకర్యాలతో కోర్టు భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ నూతన కోర్టు భవనం నుండి నూతన కలెక్టర్‌కు కేవలం 5 నిమిషాల్లో వెళ్లవచ్చని తెలిపారు. పశుసంవర్ధక, పాలిటెక్నిక్‌కు ఇబ్బంది కలగకుండా అదనపు స్థలాన్ని కేటాయించి వారికి కూడా ఉపాధి కోల్పోకుండా చూస్తామని మంత్రి వెల్లడించారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ప్రతిఒక్కరు పార్టీలకతీతంగాతమతో కలిసివచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాల్సిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, సీనియర్ అడ్వకేట్ ప్రతాప్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్, స్వదేశీ కుమార్, గవర్నమెంట్ ప్లీడర్ మనోహర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, అదన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీకృష్ణ, సీనియర్ అడ్వకేట్లు హనుమంతు, ఉమామహేశ్వరి, శశిధర్, రవిందర్‌నాయక్, లైబ్రెరీ సెక్రెటరీ నర్సింహులు, సొసైటీ అధ్యక్షులు రవిప్రకాష్, కౌన్సిలర్ గిరిధర్‌గౌడ్, శ్రీనివాసులు, మాజీ జడ్పీటిసి అడ్వకేట్ కరుణాకర్‌గౌడ్, డిప్యూటి తహసిల్దార్ రాజగోపాల్, ఆర్‌ఐ చైతన్య పాల్గొన్నారు.



కోర్టు భవన నిర్మాణం గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## రైతులను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**గద్వాల టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** డికె బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేడు కలెక్టర్ కార్యాలయం దగ్గర ఉదయం 10 గం.లకు ధరణి పోర్టల్ రద్దు చేయాలని, రైతు రుణమాఫీ చేయాలని భారీ ధర్నా ఉంటుందని జిల్లారైతులు పెద్దఎత్తున రైతులు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలు నీటి మూటలై జూట మాటలతో కాలాన్ని వెళ్లదీస్తూ మోసపూరిత హామీలతో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తూ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న నీకు ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతుబంధు పేరు చెప్పి రైతులకు రావాల్సిన సబ్సిడిలు అన్ని ఎత్తివేశారన్నారు. ధరణితో రైతుల జీవితాలు కల్లోలం చేసి రైతుల భూములను ధరణి పోర్టల్‌లోపెట్టిరైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పి రైతుల భూములను లాక్కోవడానికి కొత్త ఎత్తుగడ వేసి రైతుల జీవితాల్లో విషాదం నింపారన్నారు. ధరణి పోర్టల్ వలన ఒకరిపొలం ఒకరికి చూపిస్తున్న వాటిని సరిచేసే వ్యవస్థ లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ధరణి పోర్టల్ ద్వారా కొన్ని లక్షల ఎకరాల కనిపించకుండా పోయాయంటే మీ పాలనకు అద్దం పడుతుందన్నది వాస్తవం కాదా అన్నారు. 2018 ఎన్నికలకు ముందు రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని ఓట్లు వేయించుకుని మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. 2014లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత తెలంగాణను విత్తన భాండాగారాన్ని చేస్తానని ఎకరాకు కోటి రూపాయల సంపాదన చూపిస్తానని ప్రగల్భాలు పలికి రైతులను నట్టేట ముంచారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తిరుమల్‌రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్ నరసింహ, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, కౌన్సిలర్ రజక జయశ్రీ, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, మేడం రామకృష్ణ, సద్దలోనిపల్లి గోపాల్, గణేష్, రంజిత్, పాండు, వీరేష్, ప్రవీణ్, పేపర్ నరసింహులు, పాల్గొన్నారు.

## కళాకారుల నూతన కార్యవర్గం ఏర్పాటు

**అచ్చంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారుల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా ఉప్పునుంతల మండలం పీర్వటాన్‌పల్లి గ్రామానికి చెందిన నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హజరై నూతన జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కాబడిన నిరంజన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా భరత్‌ప్రసాద్ మాట్లాడుతూ కళాకారులు కళలను పోషిస్తూ వారి కళలను ప్రొత్సహించి ప్రతిభను గుర్తించి సమాజం నుంచి తగిన గౌరవం అందించాలన్నారు. మారుమూల గ్రామాల్లో నాటి నుంచి నేటి వరకు వ్యవసాయ పొలాల్లో సైతం అలసట లేకుండా పాటలు పాడుతూ పనులు కొనసాగిస్తున్న అలాంటి కళాకారులకై వచ్చిన గీతాలు అనాటి కాలంలో చోటు చేసుకున్న అన్యాయాలు, అక్రమాలు గుర్తు చేస్తూ పాడుతూ నేటి తరానికి చరిత్రలు వినిపిస్తున్నారన్నారు. అదే విధంగా తెలంగాణ జిల్లా నాటక సమాజ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోరటి వెంకన్న, అధ్యక్షులుగా నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారి రఘునందన్, మహిళా కార్యదర్శి లక్ష్మి, ప్రచార కార్యదర్శి వీరభద్రు, సలహాదారులు రఘుపతి, నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, వెంకటేష్, విజయ్‌గౌడ్, సుదర్శనాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరిలు మల్లాజీ, రేణుగౌడ్, మోహన్, నర్సయ్య, సహాయ కార్యదర్శులు లింగోజి, వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్26, ప్రభాతవార్త:** శీతాకాలం విడిది సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముహైదరాబాద్ పర్యటనకువచ్చారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్న రాష్ట్రపతికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డిబొకేఅందజేసి స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయులకు ఆంగ్ల శిక్షణ విజయవంతం



రామేశ్వర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఎస్‌సీఈఆర్‌టీ, డబ్ల్యూఐఎల్ఎల్ టు క్యాన్ సంస్థ ఆధ్వర్యంలో సూర్య పాఠశాల సమీపంలో గల అమృత వాలీ వెంచర్ నందు ట్రైనర్ డాక్టర్ రామేశ్వర్ గౌడ్, వనపర్తి జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన ఉచిత ఆంగ్ల శిక్షణ వర్క్ షాప్ కు 500మంది ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేశారని డా.రామేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ట్రైనింగ్‌లో రామేశ్వర్ గౌడ్ ఇంగ్లీష్ భాష నైపుణ్యాలను బోధిస్తూ ఉపాధ్యాయులకు గల అనుమానాలను నివృత్తి చేస్తూ తరగతి గదులలో విద్యార్థులకు బోధించే విధానాలను తెలియజేశారు. ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను పరీక్షించి సంతృప్తి వ్యక్త పరచారు. ఆన్‌లైన్ తరగతుల ద్వారా తాము ఇంగ్లీష్ భాషలో మాట్లాడ గలుగుతున్నామని ఉపాధ్యాయులు రామేశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత వాలీ వెంచర్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, భరత్, రామకృష్ణ, ఉపాధ్యాయులు బాలరాజు, రాజశేఖర్, కృష్ణయ్య, శ్రీనివాసులు, భాస్కర్, సూర్యశేఖర్ రెడ్డి, మంజుల, శిరీష, జయ, అనిత, మాధవిలత పాల్గొన్నారు.

## రైతు బంధు డబ్బులు నేరుగా రైతుకు అందాలి

**బ్యాంకర్లు ఇబ్బంది పెడితే బ్యాంకుల ముందు ధర్నా చేపడతాం..**

**టీఎంఆర్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జీ ఎర్రమను బాలరాజు**

**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఈనెల 28నుండి రైతు బంధు యాసంగి రైతు పెట్టుబడి కోసం నేరుగా రైతు ఖాతాలో ఎకరాకు రూ.5వేల చొప్పున జమకావున వనపర్తి జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల గల మేనేజర్లకు విజ్ఞప్తి మేరకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రైతు బంధు పథకం రైతుకోసం సంవత్సరానికి రెండు పంటల పెట్టుబడి కోసం రైతుబంధు పథకం అమలు చేయడం జరిగింది. ఈ యొక్క పథకం రైతు పెట్టుబడి కోసం నేరుగా అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది కావున బ్యాంకు మేనేజర్లు అమాయకుల రైతులను రైతుకు చెందకుండా వాళ్ల అవసరానికి అవార్డుల రివాడ్ల కోసం రైతు అకౌంట్ లాక్ పెట్టి మీమీద లోన్ ఉంది వడ్డీ కట్టాలి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి రైతు బంధు డబ్బులు రైతు పెట్టుబడి కోసం ఇవ్వకుండా వాళ్ల అవార్డుల కోసం రైతులకు ఇబ్బంది పెట్టి డబ్బులు వాళ్లకు చెందకుండా వడ్డీ పట్టుకోవడం జరుగుతుందని కావున ఇలాంటి జరగకుండా రైతు అకౌంట్లో జమ కావాలి రైతు పెట్టుబడి కోసం నేరుగా చెందాలి రైతులకు ఇబ్బంది చేస్తే టీఎంఆర్పీఎస్ తరుపు నుండి బ్యాంకుల ముందు ధర్నా చేపడతామని హెచ్చరిస్తున్నామని టీఎంఆర్పీఎస్ వనపర్తిజిల్లా ఇన్చార్జీ ఎర్రమను బాలరాజు కోరారు.

## గిరిజన జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షునిగా కబీర్‌దాస్



గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనా కబీర్‌దాస్, అర్జున్ నాయక్

**ఖిల్లాఘణపురం, డిసెంబర్26 ప్రభాతవార్త:** మండలంలోని పంచాయితీరాజ్ ఏఈ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న కబీర్‌దాస్ ప్రభుత్వ గిరిజన ఉద్యోగుల వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ఎంపికైనట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా అర్జున్ నాయక్ ను ఎన్నుకున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కబీర్‌దాస్ తెలిపారు. గిరిజనులకు అన్నీ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతి గిరిజన ఉద్యోగికి అండగా గిరిజన ఉద్యోగుల సంఘం నిలస్తుందని అభిప్రాయపడ్డారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**బిజినేపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త :** మండలంలోని పాలెం ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో తెలుగును బోధించేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డా. పెబ్బేటి మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తెలుగు సబ్జెక్టు పోస్టులు 2 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు పిజీలో కనీసం 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పిజిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బోధన అనుభవం కలిగి ఉండాలన్నారు. పిహెచ్‌డి, నెట్/సెట్ గాని అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు జిరాక్స్ సర్టిఫికెట్లతో కళాశాలలో ఈనెల 29న సాయంత్రం 4 గం.ల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా

**చల్లా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నరసింహులు యాదవ్**



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు


**ఇటిక్యాల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపేట నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అలంపూర్ బిఆర్ఎస్ పార్టీనేత మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి సమక్షంలో సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చేరగా ఆయనకు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు చేరుతున్నారని స్థానిక నాయకులు కలుపుకుని పోయి పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నారాయణ నాయుడు, బషీర్ మియా, రాముడు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఐజ తాయిక్వాండో విద్యార్థుల ప్రతిభ

**అయిజ, డిసెంబరు 26 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన విద్యార్థులు ఈనెల 23,24న వికారాబాద్‌లో తెలంగాణ స్టేట్ ఓపెన్ సబ్ జూనియర్, క్యాడెట్ జూనియర్, సీనియర్ పూంసే టైక్వాండో చాంపియన్‌షిప్ 2022 పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఇందులో అల్తాఫ్, సాయి వైష్ణవి, సాయికావ్య నైనిక గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే మైబు సిల్వర్ పతకం సాధించాడు. రణధీర్, పరుష, రాజశేఖర్, వహీద్, సువాబన్, భవిత, రంగేల్, నగేష్, మహ్మద్ అలీ కిరణ్ తేజ, బాలు శంకర్లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో గెలుపొందిన విద్యార్థులను మాస్టర్లు షేక్షావలి, ఆచారి సుధీర్‌కుమార్, మధు, భీమేష్, రవి, మహేష్, ప్రదీప్‌లు విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి స్టేట్ లెవల్‌లో కూడా జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని వారు ఆకాంక్షించారు.



## మళ్లీ విజృంభిస్తున్న కరోనా..



**ఒమిక్రాన్ వేరియంట్ బిఎఫ్ 7తో ప్రజల్లో గుబులు..**

**అప్రమత్తతోనే వైరస్ కట్టడి..**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో అలజడి..**

**నిబంధనలే శ్రీరామరక్ష..**

**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** కరోనా వైరస్ వ్యాప్తి పంజా మరోసారి విదిలిస్తుండడంతో ప్రజల్లో ఒక్కసారిగా గుబులు మొదలైంది కరోనా వైరస్ మొదటి విడతల్లో చేసిన నష్టాన్ని ప్రజలు నెమరువేసుకుంటూఏ పైపు నుండికరోనా దాడి జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రపంచంలో మరోసారి పలు దేశాల్లో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుందని వార్త ప్రసార మధ్యమాల్లో సోషల్ మీడియాలో చూస్తున్న జనాలు ఇప్పుడిప్పుడే తిరిగి మాస్కులు ధరిస్తూ ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ నిబంధనలు పాటించాలంటూ ప్రజలను అప్రమత్తం చేస్తూ జనం కోవిడ్ బారిన పడకుండా జాగ్రత్తలు పడుతున్నారు. కరోనా వైరస్ వ్యాప్తితో చాలా మంది నిరాశ్రయులుగా మారి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో జీవితాలను వెలదీస్తున్నారు. కరోనా సెకండ్ వేవ్ జనాలు పిట్టల్లా రాలిపోయిన క్షణాలు ప్రజలు కళ్లముందు కదలాడుతున్నాయి. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఎఫ్7 తరుముకొస్తున్న తరుణంలో ప్రజలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితులు దారితీస్తున్నాయి. ప్రపంచంలోనే కరోరా వైరస్ వ్యాప్తి చైనా దేశంలో ప్రారంభమై ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది 2019వ సంవత్సరంలో చైనా దేశం ద్వారా ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి చెందిన విషయం కరోనా మొదటి వేవ్‌లో కోవిడ్ బారినపడి మృత్యు వాతపడిన సంగతి విదితమే. కరోనా రెండవ దశలో భయాందోళన మధ్య మృత్యువాత పడిన వారు చాలామంది ఉన్నారు. మూడవ దశలో కరోనా వైరస్ పూర్తిగా పోయిందని జనాలు ప్రశాంత వాతావరణంలో జనజీవనంలో తిరుగుతుండగా ఊహించని విధంగా చైనాలో ఒక్కసారిగా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఎఫ్7 జనాలపై పడి వ్యాప్తించడంతో ప్రపంచ దేశాలన్నీ అప్రమత్తం అవుతున్నాయి. చైనా దేశంలో వైరస్ పరిస్థితులను గమనిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యాధికారులతో సంప్రదింపులు జరిపి ప్రజలే వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను పెంచుతున్నారు. వైరస్ వస్తుందని ప్రజలను అప్రమత్తం చేయడానికి కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచే విధంగా ఐసోలేషన్ గదిలో ఏర్పాటు చేస్తూ కరోనా వైరస్ కు సంబంధించిన మందులను అందుబాటులోకి ఉంచేలా అధికారులను ఆదేశిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వల్ల ప్రజలు ఒక్కసారిగా అప్రమత్తమవుతున్నారు. ప్రస్తుత వైరస్ తో అంత ఇబ్బంది ఉండదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలుపుతూ మరోవైపు ప్రజలు కరోనా బారిన పడకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది చైనా దేశంలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బిఎఫ్ 7వేగంగా వ్యాప్తి చెందుతూ సుమారు 10లక్షల మందికి సోకడంతో ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. వేగవంతంగా వైరస్ వ్యాప్తి చెందుతుందని నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. కరోనా వైరస్ విడుదల వారీగా మార్పు చెందుతు వేరియంట్ గా మారి ఒమిక్రాన్ గా వైరస్ వ్యాప్తి చెందుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజతి ఒక్కరు మాస్కు ధరించి గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని వైరస్‌పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సూచించడం గమనార్హం జనాలు అనవసరంగా గుమికూడకుండా జనసంచార ప్రదేశాల్లో భౌతిక దూరం పాటించాలని మాస్కులు ధరించాలని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, గొంతునొప్పి వినికిడి సమస్యలు ఛాతిలో నొప్పి రావడం, వణుకు వంటి నొప్పులు వాసన గుర్తించకపోవడం తదితర లక్షణలతో ఉంటే వైద్య చికిత్స నిమిత్తం వైద్యుల్ని సంప్రదించాలని తెలుపుతున్నారు. ఏదేమైనా ఫోర్త్ వేవ్ ప్రారంభ దశలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాలు, వైద్యశాఖాధికారులు సూచిస్తున్నారు. ఇతరకరోనావేరియంట్‌ల మాదిరిగానేఒమిక్రాన్ బిఎఫ్7 లోణాలు ఉంటాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.

## మద్దూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి**

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి**

**పోలీసులు సమయపాలన, క్రమశిక్షణ, యూనిఫాం నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలి**

**నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె.సత్యనారాయణ**



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త :** వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె. సత్యనారాయణ సోమవారం ఉదయం మద్దూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ సిబ్బందితో పాటు కలిసి మొక్కలను నాటారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్‌లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. జిల్లా శాంతిభద్రతలు కాపాడడంలో రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని, ఆకస్మికంగావాహనాల తనిఖీలు నిర్వహించాలనితెలిపారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలన్నారు. విపిఒ పోలీస్ ఆఫీసర్ సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాలగురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసిటిఎన్ఎస్ (క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను, ఎఫ్ఐఆర్‌లను, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2 రిమాండ్ సిడి, చార్జ్‌షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్‌లో ప్రతిరోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. సాంకేతికపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ రికార్డ్సు, సిడి ఫైల్స్‌లో ఇన్వెస్టిగేషన్ ఎస్ఓపి ప్రకారం క్రమ పద్ధతిలో ఉన్నందున ఎస్సై సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో కోస్గి సిఐజనార్ధన్, ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు 10లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సీపీఐ పార్టీ ఘనతే..

**సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు.**



సీపీఐ 98వ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న విజయరాములు

**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** దున్నేవాడికి భూమి నినాదంతో తెలంగాణలో పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర సీపీఐ పార్టీదే నని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు అన్నారు. ఏ పార్టీకి ఇంతటి చరిత్ర లేదని అన్నారు. ఏ పార్టీకీ ఇంతటి చరిత్ర లేదని వనపర్తి జిల్లా కేంద్ర శ్వేతా నగర్ కార్యాలయంలో సీపీఐ 98వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయం పై పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ మరో రెండేళ్లలో సీపీఐ వందేళ్ల చరిత్రను లిఖించనుందని అన్నారు. రష్యా 1917 అక్టోబర్ విప్లవం స్ఫూర్తితో దేశంలో పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య కోసం మడతిప్పని పోరాటం చేసిందని అన్నారు. అనంతరం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉందని అన్నారు. నిజాం పరిపాలనలో నిర్బంధాలను ఎదుర్కొన్న మొనగాడు అని అన్నారు. నిజాం మెడలు వంచిందని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కమ్యూనిస్టుల డిమాండ్ లను నెరవేర్చక తప్పలేదని అన్నారు. పోరాటాల వల్లే ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు దక్కుతున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. తెలంగాణలో న్యాయంగా ప్రభుత్వ భూములను పేదలకు పంచితే భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు వస్తుందని లెక్కలు ఉన్నాయని అన్నారుజ కానీ భూస్వాముల చేతి నుండి భూములు రావడం లేదని విమర్శించారు. పేదలకు భూమిచ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, అర్హులందరికి పెన్షన్లు, రాయితీ రుణాలు లభించాలన్న ఎర్రజెండా నీడలో పోరాడాలని కోరారు. అందుకు పార్టీని జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరించాలని అన్నారు. డిసెంబర్ నెలలో పార్టీ సభ్యత్వం గ్రామగ్రామాన చేపట్టాలని అన్నారు. ప్రజలను పార్టీ ప్రజా సంఘాల్లో చేర్చి వారి సమస్యల కోసం నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కార్యదర్శి జె.రమేష్ అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ, కె.శ్రీరామ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, శ్రీకాంత్, భారతీయ మహిళా సమాఖ్య జిల్లా పట్టణ నాయకులు జయ, లావణ్య, జ్యోతి, శిరీష, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డిపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఫిర్యాదు



రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**ఖిల్లాఘనపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ బాచావో చిన్నారెడ్డి హఠావో అనే నినాదంతో మాజీ మంత్రి చిన్నారెడ్డి వ్యతిరేకవర్గం గత వారం రోజుల క్రితం షాద్‌నగర్‌లో నిర్వహించిన అసమత్త సమావేశంతో ఒక్కసారిగా వనపర్తి నియోజకవర్గంలోని చిన్నారెడ్డిపై వ్యతిరేకవర్గం దాడి చేసే స్థాయి కి చేరింది. మాజీ మంత్రి చిన్నారెడ్డిపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి సోమవారం కాంగ్రెస్‌లో అసమతి రాగం వినిపించే వనపర్తి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేతలు 150మంది తో కలిసి నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ, మాజీ పీఎస్‌సీఎస్ చైర్మెన్ సోళీపూర్ తీనేటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు 90%మంది చిన్నారెడ్డి అభ్యర్థిపై వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే క్షేత్రస్థాయిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిబద్ధతో పని చేయాలని తెలినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గం వారిని పెంచుతూ సీనియర్ లను పట్టించుకోకుండా మాజీ మంత్రి చిన్నారెడ్డి వ్యవహారశైలి ఉందని టీపీసీసీ అధ్యక్షుని దృష్టికీ తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందరు కలిసి కొత్త వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించాలని పీసీసీ అధ్యక్షుని కోరినట్లు తెలిపారు. ఈ విషయానికి రేవంత్ రెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓపికతో ఉండాలని త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయాకర్, సీనియర్ నాయకులు రాజు నాయక్, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీకి భారీ షాక్

**నడింపల్లి గ్రామానికి చెందిన 50 మంది టిఆర్ఎస్ నాయకులు, యువకులు పార్టీకి రాజీనామా**



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అచ్చంపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త :** గాంధీభవన్‌లో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్‌రెడ్డి, సీనియర్ నేత కుమార్‌రావుల సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్లమల ముద్దుబిడ్డ, అచ్చంపేట నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి డా. వంశీకష్ణ, మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు మాట్లాడుతూ మేము గతంలో టిఆర్ఎస్ పార్టీలో చాలా రోజుల నుండి కష్టపడుతూ ఉన్నామని మాకు ఎటువంటి గుర్తింపు లేదని, సంక్షేమ పథకాలు అందలేదని, అభివృద్ధి జరగలేదని అన్నారు. గతకొన్ని రోజుల క్రితం దళితబంధు పేరుతో మాకు ఆశచూపి మమ్ములను బిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారని అన్నారు. అక్కడికి వెళ్లాక ఆ పార్టీ విధివిధానాలు తెలిపిన తర్వాత పూర్తిగా మోసపోయామని గ్రహించి మళ్లీకాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో మా నడింపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, డా.వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా అనునిత్యం కష్టపడి పని చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టేట్ ఇన్సూరెన్స్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు రామనాథం, యుగందర్‌గౌడ్, లచ్చు నాయక్, బాబా, యువ నాయకులు బిట్టు, వినోద్, ఆంజనేయులు, ఇతర సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# పేదల విముక్తి కోసమే సీపీఐ పోరాటం

## - సీపీఐరాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐరాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య అన్నారు. సీపీఐ అవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. సీపీఐరాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాల నర్సింహ్మలు సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్ర జెండా పేదలకు అండగా ఉంటుందని, పేద ప్రజల హక్కుల సాధనకు సమరశీల పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం చేసి పేదల పక్షాన పోరాటం చేసిన ఘనత ఎర్ర జెండా పార్టీకే దక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో సీపీఐ అవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న పులిజాల పరుశరాములు


నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీపీఐ జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిలో:** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సోమవారం సీపీఐ 98వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి పులిజాల పరుశరాములు సీపీఐ జెండా విష్కరణ గావించి మాట్లాడారు. ఎర్రజెండా స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించుకోవాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎర్ర జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు, రవీందర్, విష్ణు, గోపాల్, ప్రవీణ్, నిరంజన్ శివ తదితరులు ఉన్నారు.

**చారకొండలో:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య అన్నారు.సీపీఐ 98వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం చారకొండ మండల కేంద్రంలో సీపీఐ జిల్లా నాయకులు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీపీఐ జెండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వార్ల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందన్నారు. రోజురోజుకు పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలనుపెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి నేటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు అశోక్‌గౌడ్, మొగిలి శ్రీను, మద్ధి నారాయణరెడ్డి, జెల్ల బాలయ్య, సవారి జంగయ్య, చింతకాయల మల్లేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


చారకొండలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య

## మైనార్టీ రుణాల పెంపు పట్ల కోఆప్షన్ సభ్యుడి హర్షం

**దేవరకద్ర,డిసెంబరు26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టీల కొరకు అందిస్తున్న రుణాలను ప్రభుత్వం పెంచడంతో దేవరకద్ర మండలం కోఆ ప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష హర్షం వ్యక్తపరిచారు. దేవరకద్రలో సోమవారం ఆయన విలేకరులతో మాటాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరి1-2ల కింద రూ.50కోట్ల నుండి 120 కోట్లకు పెంచుతూ, లబ్దిదారుల సంఖ్య 5వేల నుండి 12 వేల వరకు పెంచుతూ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్,ఆర్థికశాఖ మంత్రి,మైనార్టీశాఖ మంత్రి,మైనార్టీ కోఆప్షన్ చైర్మెన్‌లకు ఖదీర్‌పాష కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందన్నారు. దీంతో ప్రభుత్వానికి మైనార్టీలు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు.


కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష

## బాధితుడిని పరామర్శించిన ఎంపీ


బాధితుడిని పరామర్శిస్తున్న ఎంపీ రాములు

**అచ్చంపేట, డిసెంబర్26, ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలానికి చెందిన సురం రాజేందర్‌రెడ్డి ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షతగాత్రుడికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు.

## గట్టు ఎత్తిపోతల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


గట్టు ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

**కెటిదొడ్డి,డిసెంబరు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా, కెటిదొడ్డి మండలం,గట్టు ఎత్తిపోతల పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి పరిశీలించారు. గట్టు ఎత్తిపోతల పనులను పరిశీలించి కొంత మంది రైతులతో, గ్రామస్తులతో కలిసి జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పనులు వేగవంతంగా చేయాలని అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసి కెటిదొడ్డి గట్టు మండల ప్రజల కోరిక అతి త్వరలోనే నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో కెటిదొడ్డి జడ్పీటిసి రాజశేఖర్, మల్లాపురం ఎంపిటిసి తిమ్మప్ప, టిఆర్ఎస్ నాయకులు శేఖర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గంజిపేట క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్



**గద్వాల టౌన్,డిసెంబరు 26 ప్రభాతవార్త:** గంజిపేట క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ప్రారంభించడానికి ముఖ్యఅతిథులుగా శంకర్ 14వ వార్డు కౌన్సిలర్, రాజేంద్ర గద్వాల కాంగ్రెస్ తాలూకా యూత్ ప్రెసిడెంట్, గంజిపేట సీనియర్ క్రికెట్ ప్లేయర్ విజయ్, హోటల్ జంజీర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం యువకులలో, క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడం కోసం క్రీడాకారుల వారి టాలెంట్‌ను వెలికితీసి వారిని ప్రోత్సహించడమేనన్నారు. అలాగే ఇలాంటి టోర్నమెంట్‌కు సహకరించిన వారికి కూడా ధన్యవాదాలు తెలిపారు. గంజిపేట క్రికెట్ యూత్, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## యువతకు ఎల్లప్పుడు అండగా ఉంటా!


### -బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి



**వెల్దండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** యువతకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో దాదాపు 100 మంది యువతతో ముఖాముఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు దేశ సంపద అని, మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, యువత తల్చుకుంటే సాధ్యం కానిది లేదన్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. బీటీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన గోళిశ్రీనివాస్‌రెడ్డిని యువతశాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, గ్రామ నాయకులు శ్రీనునాయక్, తారాసింగ్, లక్ష్మిపతి, లచ్చిరాం, శంకర్, శ్రీను, సంతు, వార్డు సభ్యులు భుజంగం, సురేష్, శ్రీశైలం, లాలు తదితరులు ఉన్నారు.

## నీటి గుంతలో పడి యువకుడు మృతి

**వెల్దండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పోనుగోటి రమేష్ (35) నీటి గుంతలో పడి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కొట్ర గ్రామంలో రేషన్ డీలర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పోనుగోటి రమేష్ తనఇంటి నుంచి ఆదివారం రాత్రి బయటకు వెళ్లి గ్రామంలోని వ్యవసాయ పొలంలో తీసిన నీటి గుంతలో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం రైతులు, కూలీలు నీటి గుంత గట్టుపై చెప్పులు, సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించి నీటి గుంతలో చూడగా రమేష్ శవమై ఉన్నాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి లక్ష్మణ్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


మృతి చెందిన పోనుగోటి రమేష్

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్26, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్యకు మంజూరైన రూ.17వేలు, హున్యతాండకు చెందిన బాబియాకు మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిటవరమన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారని, సీఎంరిలీఫ్ ఫండ్ వల్లఎంతో మందినిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. కార్యక్రమంలో మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలి


సీపీఐ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సీపీఐ నాయకులు

**అమరచింత,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలకు సన్నదం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ జెండా కట్ట దగ్గర కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిన ఇప్పటి వరకు ఇండ్లు ఇవ్వడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు ఉన్నవారికి రూ.3లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పిన అమలు చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్, శ్యాంసుందర్, కుతుబ్,మల్లేష్, ఇబ్రాయిల్,సాలు,రఘు,రవీందర్,పెంటన్న, పాల్గొన్నారు.

## గువ్వల అమలకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**అచ్చంపేట,డిసెంబర్ 26,ప్రభాతవార్త:** ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి, జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమల జన్మదినం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గువ్వల అభిమానులు వివిధ సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కోట కిశోర్‌బాబు కుటుంబ సభ్యులు, కర్నాటి సత్యనారాయణ కుటుంబ సభ్యులు, ప్రశాంతి మణెమ్మలతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, గువ్వల అభిమానులు కేక్‌ను కట్ చేయించి ప్రభుత్వాసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు.

## కన్నుల పండుగగా వెంకన్నస్వామి కళ్యాణోత్సవం

**బిజినేపల్లి,డిసెంబరు26 ప్రభాతవార్త:** శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకన్నస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆనందగిరి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పుష్యమాసం శుద్ధ తదియ శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామవారి తిరుకళ్యాణ మహోత్సవం కట్టా రమేష్, వరలక్ష్మి దంపతులు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు వేదమంత్రోచ్చరణలతో జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలను అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కుబిరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కావలి నిరంజన్, కోశాధికారి కత్తె వెంకన్న, ఆలయ కమిటి సభ్యులు రాజేందర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, హరికిషన్, నారాయణగౌడ్ ఉన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### -విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహించవద్దు: జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుగంటి భరత్‌ప్రసాద్

**అచ్చంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం పేదింటి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందని, గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, వారి పట్ల అశ్రద్ధ వహించవద్దని జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుగంటి భరత్‌ప్రసాద్ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి గురుకులంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు పేదింటి పిల్లలు అని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన విద్యబోధన అందించి రేపటి తరానికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే భాధ్యత గురువులపై ఉందని ఆయన అన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుగంటి భరత్‌ప్రసాద్

## ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం!

**బిజినేపల్లి,డిసెంబరు 26 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని సిపిఐ మండల కార్యదర్శి కృష్ణాజీ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం 98వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సిపిఐ జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. జాగీర్దారుల, జమీందారుల, దౌర్జన్యాల అంతం, వెట్టిచాకిరి నిర్మూలన, దున్నేవాడికి భూమి కావాలని, కార్మిక, కర్షకుల, ఉద్యోగస్తుల హక్కుల సాధన కోసం 97 ఏళ్లుగా పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తుందన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి రాజ్యాంగ సంస్థల విధ్వంసాన్ని అరిక ట్టడానికి, పెరుగుతున్న అన్ని రకాల వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరెంద్ర మోడీ వాగ్దానం మేరకు విదేశాలలో ఉన్న నల్లడబ్బులు తెచ్చి ప్రతి పౌరునికి వారు చెప్పినట్లు ఇవ్వాలని, కుల,మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించుటకు ప్రతిన పూనాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఈర్ల చంద్రమౌళి, మొగ్గ నాగన్న, మంగంపేట శ్రీనివాసులు, వెల్గోడ సర్పంచ్ కూన కురువమ్మ, చిన్నపాగ శ్రీనివాసులు , వడ్డేమాన్ సాయిలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న సిపిఐ మండల కార్యదర్శి పి. కృష్ణాజీ


## ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం స్థలాలు ఇవ్వాలి

### -సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్

**అమరచింత,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న స్థలాలు ఇవ్వడంలేదని వెంటనే ప్రభుత్వం స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం నాయకులు బి.వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అమర చింత మున్సిపల్ కేంద్రంలో దుంపాయికుంటలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగు తున్న 110వ రోజు గుడిసెల పోరాటాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇండ్లులేని పేద లకు గుడిసెలు వేసుకోని పోరాటం చేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్పందించపోవడం బాధాకారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు ఉన్నవారికి రూ.3లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయడంలేదని ఇప్పటికైన ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లును మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జీ.ఎస్ గోపి, ఎస్.అజయ్. ఆర్.ఎన్ రమేష్, బుచ్చన్న,. అనంతమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు నిలయాలు


వెంకటంపల్లి గ్రామంలో ఎత్తైన స్పీడ్ బ్రేకర్లు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో అడుగడుగున స్పీడ్ బ్రేకర్లు వేయడంతో తరుచుగా ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. వెంకటంపల్లి గ్రామంలో కమలొద్దీన్‌పూర్ వెళ్లే రహదారిలో పంచాయితీరాజ్ సీసీ రోడ్డు నిండుగా ఎత్తైన స్పీడ్ బ్రేకర్లు వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతూ రాకపోకలు కొనసాగిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తరుచుగా ఆ రోడ్డు మార్గంలో తిరుగుతున్న పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. భారీ ఇసుక వాహనాలు వెళ్తుంటే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు స్పందించి ఎత్తుగా ఉన్నస్పీడ్ బ్రేకర్లను తిలగించి వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

**వంగూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** వంగూరు మండలం టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గీతిక 32వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఝార్ఖండ్ రాష్ట్రంలో బోకరో స్టీల్ సీటిలో జరగనున్న 32వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా శ్రీనివాసగౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్, గురుకుల ప్రిన్సిపాల్ శౌరీలా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు గీతికను అభినందించారు.



## మజీద్ కమిటీ ఎన్నిక


మజీద్ కమిటీ ఎన్నికలో పాల్గొన్న దృశ్యం

**అమరచింత,డిసెంబర్26 ప్రభాతవార్త:** అమరచింత రహెమనియ నూతన కమిటీ కార్యవర్గం మత పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీని నూతన అధ్యక్షునిగా ఏబీని సార్ కమిటీ ఉపాధ్యక్షులుగా షంషీర్, సెక్రటరీ ఎండి గౌస్, కోశాధికారి సలాం, ఫయాజ్, సహాయ కార్యదర్శి నసీర్ నబి, కార్యవర్గ సభ్యులు కరీం, ఖలీల్, డీజే మహమూద్, అల్తాఫ్, కాజా, రఫీ, మెహీన్, ఖదీర్, ఫయాజ్, రసూల్, అబ్దుల్ ఖాదర్, రఫీలను ఏకగ్రీవంగా మత పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అల్ హజ్ ఇస్మాయిల్ సాబ్, అబ్దుల్ రహీం, షేక్ నజీర్, సయ్యద్ కలాం పాష, అలీ రాజ్, మహ్మద్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**అమరచింత,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుఅక్కల నరసింహులు గౌడ్ శ్రీహరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.41రోజులు నియమనిష్టలతో అయ్యప్ప స్వామి సన్నిధిలో పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులుగౌడ

## పోలీస్ అభ్యర్థులకు మద్దతుగా చలో ఇందిరాపార్క్‌ను విజయవంతం చేద్దాం

-యువజన కాంగ్రెస్ కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్

**కల్వకుర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పోలీస్ అభ్యర్థులకు మద్ధతుగా మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన నియామకాల్లో చోటు చేసుకున్న లోపాలపై అభ్యర్థుల పక్షాన నిలబడి వారి గళాన్ని వినిపించడానికి, పాత పద్ధతి లోనే రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎత్తు, లాంగ్‌జంప్, షాట్ పుట్ లాంటివి పాత పద్ధతి ప్రకారమే నిర్వహించాలని, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపుమేరకు నిర్వహించే నిరసన కార్యక్రమంలో పోలీస్ అభ్యర్థులతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు బాలరాజు, శ్రీహరి, గణేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలలో ప్రతిభ కనమర్చిన శివప్రకాష్



**రాజాపూర్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** జాతీయస్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు రాజాపూర్ మండల పరిధిలోని ఈద్గాన్‌పల్లి గ్రామానికి చెందిన శివ ప్రకాష్ అద్భుత ఘనతను ప్రదర్శించిన సందర్భంగా ఎఎంసి డైరెక్టర్ గోరకృష్ణయ్య సన్మానించారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు రాజాపూర్ మండల పరిధిలోని ఈద్గాన్‌పల్లి గ్రామానికి చెందిన శివప్రకాష్ అద్భుత ఆటను ప్రదర్శించిన సందర్భంగా గోర కృష్ణయ్యగౌడ్, ఏఎంసి డైరెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు శివప్రకాష్ అద్భుత ఘనత ప్రదర్శించారని ఆయన అన్నారు. శివప్రకాష్‌కు గోరకృష్ణయ్యగౌడ్ (ఎఎంసి డైరెక్టర్) శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈద్గాన్‌పల్లి గ్రామంలో ఉన్నయువత శివప్రకాష్‌ను ఆదర్శంగా తీసుకుని ఈద్గాన్‌పల్లి గ్రామానికి మరెన్నో జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించి గొప్పపేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో రామని రాఘవేందర్, బండకాడి అచల్, వెంకటయ్యగౌడ్, రాములు గౌడ్, రామని యాదయ్య, రమేష్, శ్రీకాంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ మండల నూతన ఎస్సై వెంకట్‌ను ఘనంగా సన్మానించిన దళిత నాయకులు




ఎస్సైని సన్మానిస్తున్న దళిత నాయకులు

**రాజాపూర్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల,మత ఘర్షణలకు తావు లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే ఎంతటి వారిపైనైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాచమళ్ల యాదగిరి, భీమ్మగాళ్ల నర్సింలు, బి.ఆదిత్య, బైండ్ల నర్సింహ, పల్లెరవి, దాసరి గళ్ల శేఖర్, నరేష్, బి. మల్లేష్, చెన్నయ్య, దశరథం, అభిలాష్, బి. శేఖర్, బి. శ్రీశైలం, పల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జిల్లా కేంద్రంలో రైతు ధర్నా

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, జిల్లా మీడియా ఇంచార్జీ పెద్దిరాజు



**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** రూ.లక్షల లోపు రుణాలను తక్షణమే మాఫీ చేయాలని, ధరణి వైఫల్యాలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ తో జిల్లా అధ్యక్షులు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వేలాది మంది రైతులతో నేడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు రైతు ధర్నా జరుగుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, జిల్లా మీడియా ఇన్చార్జీ పెద్దిరాజు తెలిపారు. రుణ మాఫీ, ధరణీ సమస్యలపై తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలనే డిమాండ్ తో బీజేపీ చేస్తున్న రైతు ధర్నాకు జిల్లాలోని రైతాంగ సోదరులు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదు

సర్పంచ్ హనుమంతునాయక్

**లింగాల, డిసెంబరు 26 ప్రభాతవార్త:** గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని, అడ్డుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ హనుమంతు నాయక్ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని మాగ్దంపూర్ గ్రామంలో క్రీడా ప్రాంగణం కొరకు చేస్తున్న పనులు కొంతమంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతునాయక్ మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ భూమి సర్వే నంబర్ 55లో ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు సర్వేచేసి క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూమిలో కొంత స్థలాన్ని క్రీడా ప్రాంగణం కోసం రెవెన్యూ అధికారులు సర్వేచేసి చూపించారు. ఆ స్థలంలో సోమవారం స్థలాన్ని చదును చేస్తుండగా గ్రామానికి చెందిన కొందరు అడ్డుకుని ఆక్రమించుకోవడానికి చూస్తున్నారని, అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని సర్వే నంబర్ 7లో గల గ్రామ కంఠం భూమిని కమిటి హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



గతంలో రెవెన్యూ అధికారులు సర్వేచేసి చూపిస్తున్న ప్రభుత్వ భూమి

# ఘనంగా సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గద్వాల టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. 99 ఏళ్లుగా దేశంలో త్యాగాలు,విజయాలు చేసి పోరాటాలకు మారుపేరుగా సిపిఐ నిలిచిందని అన్నారు. అణగారిన, అణిచివేయబడ్డ సమస్త జాతుల కోసం మహత్తర శక్తిగా సిపిఐ నిలబడిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేక ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. స్వాతంత్రోద్యమంలో నుండి నేటిదాకా అనేక పోరాటాల్లో సిపిఐ పార్టీ అగ్రగామిగా నిలిచిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల భూమిని భూపోరాటం చేసి పేదలకు పంచి పెట్టిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదని అన్నారు. దేశంలో స్వాతంత్రానంతరం అనేక సంస్థానాల రాచరిక దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. నాడు దేశ స్వాతంత్రం కోసం ఏ మాత్రం కృషి చేయని బిజెపి పార్టీ నేడు కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి అభివృద్ధి చేయకపోగా కులాలకు, మతాలకు మధ్య తగాదాలు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడం చాలా బాధాకరమన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 సంవత్సరాల కాలంలో అనేక మంది దళిత, గిరిజన, మహిళలపై దాడులు అధికమయ్యాయని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా భవిష్యత్తులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలిసొచ్చే లౌకిక పార్టీలన్ని కలుపుకుని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన విభజన హామీలు, ప్రత్యేక ప్యాకేజీ అనేక అంశాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రంగన్న, ఆశన్న,ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రాంనాథ్, సహాయ కార్యదర్శి చెన్నయ్య, సిపిఐ మండల నాయకులు రవి, గోవింద్, ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్, అనుమేష్, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు నరసింహ, రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




సిపిఐ జెండావిష్కరణ చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

# 25 సంవత్సరాల అపూర్వ కలయిక

● గంగారం జిల్లా పరిషత్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అప్పటి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డిని జ్ఞాపికతో సన్మానిస్తున్న పూర్వ విద్యార్థి గోపాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** బిజినెపల్లి మండల పరిధిలోని గంగారం జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరి యోగ క్షేమాలు మరొకరు తెలుసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం వారికి విద్యా బుద్దులు నేర్పిన గురువులు లక్ష్మారెడ్డి, సత్యనారాయణమూర్తి, శేషాచారి, మల్లయ్యగౌడ్, హనుమంతురావు, కొండారెడ్డి, హనుమయ్య, నరసింహారెడ్డి, యూసుఫ్‌లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. తమకు విద్య నందించిన పాఠశాలకు ఏదో ఒక మంచి కార్యం చేయాలన్న సంకల్పంతో స్టేజ్ పోడియంను బహుకరించారు. కార్యక్రమంలో డా.రామకృష్ణ, సురేష్, ఆంజనేయులు, విష్ణుమూర్తియాదవ్, సదానంద్, అజయ్, గోపాల్, నీలమ్మ, రజిత, లావణ్య, శివలీల తదితరులు ఉన్నారు.



అపూర్వ కలయికలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఘనంగా ఉద్ధం సింగ్ చమర్ 123వ జయంతి



ఉద్ధం సింగ్ చమర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో సర్దార్ ఉద్ధం సింగ్ చమర్ 123వ జయంతిని సోమవారం టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజు గురు, సుఖ్‌దేవ్‌లతో పాటు స్వాతంత్రం కోసం ఉరితీయబడిన యోధుడు సర్దార్ ఉద్ధం సింగ్ తెల్ల దొరల గుండెల్లో తూటలు దింపిన భారతమాత ముద్దుబిడ్డ సర్దార్ ఉద్ధం సింగ్ చమర్ విప్లవ జ్వాల, వీర కిశోరం భారతమాత ముద్దుబిడ్డ, భారతీయ యువతకు ఆదర్శం నిలువెత్తు దేశ భక్తికి నిదర్శనం అనువనువు భారతమాత విముక్తి కోసం పోరాటం చేసిన విపలవ ధ్రువతార ఆయన అని కొనియాడారు. 1919 మార్చి 13 పంజాబ్‌లోని అమృత్సర్‌లో జలియన్ వాలా బాగ్‌లో రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సమావేశమై శాంతియుతంగా సభ నిర్వహిస్తుంటే ఎలాంటి హెచ్చరికలు లేకుండా జనరల్ డయ్యర్ విచక్షణాహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో వెయ్యిమంది మరణించారు. 2000మంది క్షతగాత్రులయ్యారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఇది అత్యంత ఘోరమైన ఘటన ఈ ఘటనలో ఉండి ప్రాణాలు రక్షించుకున్నారు. సర్దార్ ఉద్ధం సింగ్ చమర్ ఆసంఘటన చూసి చలించిపోయారు. రక్తంతో తడిసిన మట్టిని తీసుకొని జలియన్ వాలా బాగ్ దురం తానికి కారకుడైన జనరల్ డయ్యర్ ను లండన్‌లోనే చంపుతానని ప్రతిజ్ఞా చేసిన ప్రతిభాశాలీ, పోరాటయోధుడు ఉద్ధం సింగ్ చమర్ అని తెలిపారు. ఉరితాళ్లను ముద్దాడిన ఉజ్వల కిరణం ఉద్ధమ్ సింగ్ చమర్ షాహిద్-ఏ-సింగ్ ఆజాద్ సిక్కుమతం సింహం పంజాబ్ పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన గద్దర్ పార్టీ లీడర్, హిందుస్థాన్ సోషలిస్టు నాయకుడు రామ్ మహ్మద్‌సింగ్ గా పేరు మార్చుకొని జలియాన్వాలా బాగ్ దురాగతానికి కారణమై జనరల్ మైకేల్ డయ్యరనను చంపడానికి లండన్ వెళ్లి అక్కడ 21 సంవత్సరాలు నిరీక్షన చేసి 1940 మార్చి 13 కక్‌టన్ హాల్లో జనరల్ డయ్యర్ ను కాల్చి చంపి యావత్ దేశ ప్రజలకు మార్గ దర్శకుడయ్యాడు ఉద్ధం సింగ్ చమర్ అని తెలిపారు. ఈకార్యక్రమంలో కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహశర్మ, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు కొనింటి వెంకటేశ్వర్లు, విశ్వబ్రహ్మణ సంఘం జిల్లాఅధ్యక్షులు పరమేశ్వర చారి, రమేష్ చారి, ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు గద్వాల కృష్ణ, యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి వెంకటేష్, రాంబాబు, టీఎస్‌పీఆర్‌టీయు జిల్లా నాయకుడు రంగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు



రేవంత్ రెడ్డిని కలిసిన వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** వనపర్తిలో నెలకొన్న కాంగ్రెస్ పార్టీలో అనిచ్చితి తొలగించాలని పీసీసీఅధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కోరుతూ వనపర్తి నుండి 7మండలాలు వనపర్తి పట్టణం నుండి 250మంది వరకు హైదరాబాద్ చేరుకున్న నేతలతో మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు పీసీసీ డెలిగేట్ శంకర్‌ప్రసాద్, మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ జడ్పీటీసీలు రమేష్ గౌడ్, వేణుగోపాల్, సీనియర్ నాయకులు తేనేటి రవీందర్‌రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీ, కొత్తకోటపార్టీ అధ్యక్షులు నరోత్తంరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్దన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండు సాగర్, నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులువాళ్లే నాయక్, రవి,కిరన్, పట్టణ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నందిమళ్ల చంద్రమౌళి, శ్రీనివాసపూర్ రాములు, కురుమూర్తి, ఘనపూర్ దేవుజా నాయక్, గోపాల్‌పేట నుండి కొంకి రమేష్, పెబ్బేరు మండలం నుండి సర్వేశ్, గుమ్మడం రాజు, పెద్దమందడి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పాముర్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయక్ అన్ని మండలాల గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులతో పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో వనపర్తి కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ వనపర్తిలో కాంగ్రెస్ పార్టీని బ్రతికించుకుంటే చుట్టుక్కల మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని దానికి సంబందించి సీనియర్ మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఒప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అలా చేస్తే ప్రభుత్వం మీద వ్యతిరేకత 90%, కొత్త అభ్యర్థిపై ఆశలతో గెలుపు గుర్రం అవుతుందని వనపర్తిలో గెలిస్తే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని ఇవన్నీ మీకు తెలిసిన విషయాలు కనుక వెంటనే వీటిపై చర్యలు తీసుకొని వనపర్తిలో మీరు సర్వే చేయించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అందరూ ఏక కంఠంతో అధ్యక్షునిగా విన్నవించడం జరిగింది. అంతా విన్నాఅధ్యక్షుడు నేను ఆలోచిస్తానని దీనిపై కొద్దిగా లోతుగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో వనపర్తిలో కొత్త అభ్యర్థి రావాల్సిందేనని కార్యకర్తలు అంతా అధ్యక్షుల వారితో కరాకండిగా తెలిపారు.

## విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు



**గద్వాలటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న బుధవారం ఉదయం 11 గం.లకు గంజిపేటలోని ఇండియన్ ఫంక్షన్ హాల్‌లో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో కన్వీనర్ బుచ్చిబాబు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటి, మండల కమిటీల జిల్లా కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని సమావేశానికి ఆయా గ్రామాల మండలాల జిల్లా కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, సభ్యులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఆలూరు వెంకట్రాములు, గోపాల్, ఉప్పరి కృష్ణ, హనుమేష్, మీసాల కిష్టన్న, శేషంపల్లి ఆంజనేయులు, రమేష్, భూపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

**అయిజ, డిసెంబరు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో సోమవారం ఆ గ్రామ ఎంపిటిసి ప్రహ్లాదరెడ్డి వాల్మీకి నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు స్థలాన్ని గుర్తించి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకుల చిరకాల కోరిక అయిన ఎస్టీ జాబితాలో తమ ప్రభుత్వం త్వరలోనే అసెంబ్లీలో తీర్మాణం పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో ఉన్న వాల్మీకులంతా ఏకతాటిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బోయ రాము, బోయ నర్సింలు, బోయ మాణిక్యం, బోయ తిమ్మప్ప, బజారి వీరబాబు, గోవిందు, వీరేష్, యుగంధర్, మండల వాల్మీకి నాయకులు, గ్రామ వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు స్వీకరించిన ఎస్‌బి ఎస్సై జగదీశ్వర్



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్‌బి ఎస్సై జగదీశ్వర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించారు. అందిన ఫిర్యాదులలో రెండు కుటుంబ తగాదాలకు సంబంధించి, 2 భూ తగాదాలకు సంబంధించినవి, 2 మైనర్ కిడ్నాప్‌లకు సంబంధించి వచ్చినట్లు తెలిపారు. ఎస్‌బి ఎస్సై జగదీశ్వర్ వాటిని చట్టప్రకారం పరిశీలించాల్సిందిగా, బాధితులు తీసుకువచ్చే ఎటువంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు కోర్టు ద్వారా పరష్కరించుకోవాలని సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎటువంటి పిర్యాదులైనా పెండింగలో ఉంచకుండా వాటిని చట్ట ప్రకారం పరిష్కరించి ప్రజలకు న్యాయం అందేవిధంగా చూడాలని సూచించారు.

## శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలో రావుల



అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్నా రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి టౌన్, డిసెంబర్26 ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అభిషేకం, అష్టోతత్తరాం, పల్లకిసేవా, భిక్ష కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. నూతన ఆలయ కమిటీ సభ్యులను, గురుస్వాములను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిని అయ్యప్ప స్వామి ఆశీర్వదించాలని అన్నారు. ఆలయ కమిటీ రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ముత్తుకృష్ణ, ఎల్.బి చారి, నందిమల్ల అశోక్, వెంకటయ్య, వినోద్, శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు బి.నాగేష్, మారం బాలీశ్వరయ్య, ప్రతాప్ రెడ్డి, వెంకటన్న, బీచుపల్లి యాదవ్, చీర్ల జనార్దన్, అనిల్, కటకం చంద్రుడు, టీడీపీ నాయకులు బి.రాములు, వెంకటయ్య యాదవ్, అచ్యుతారామారావు, నందిమల్ల శారద, రవి యాదవ్, నందిమల్ల రమేష్, కౌన్సిలర్ లక్ష్మీ సుధాకర్ నాయుడు, యాదయ్య, దస్తగిరి, కొత్తగొల్ల శంకర్, అనిల్, డి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారం

**కొత్తకోట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** పట్టణంలోని త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారాలను సోమవారం పట్టణంలోని గ్రంధాలయ వీధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవాసమితి కమిటీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం నుండి ఇతర దేశానికి ఆత్మజ్ఞానం పాకిందని, ప్రపంచ జ్ఞానం కలిగిన వారు ఇంకిత జ్ఞానం కలవారని అన్నారు. స్వామి వారి ప్రసంగాలు విని భారతదేశపు పూర్వవైభవం తేవాలనే ఉద్దేశంతో త్రైత సిద్దాంత హిందూ జ్ఞాన వేధికని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలకృష్ణ, వేణుగోపాల్, జయకృష్ణ, జహంగీర్, రాములు, శంకరమ్మ, లక్ష్మీ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

